# తీపి గురుతు

ఆదూరి వెంకట సీతారామ మూర్తి





# తీపిగురుతు

(ఆంధ్ర సచిత్రవారపత్రికలో సీరియల్‌గా వచ్చిన నవల)

ఆదూరి వెంకట సీతారామమూర్తి

ఈ నవలపై 2011 సం॥లో ఎమ్.ఫిల్. డిగ్రీ కోసం
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయమునకు
పరిశోధనావ్యాసం సమర్పించడమైనది.

హాసిసంశీ ప్రచురణలు
50-52-2, సీతమ్మధార, విశాఖపట్నం - 530 013.

# TEEPI GURUTU

(Novel)

by

**© Aduri Venkata Seeta Rama Murty**
50-52-2, Seetammadhara,
Visakahapatnam - 530 013.
Ph : 0891-2536741
Mobile : 94419 40653

First Edition : Dec 1992
Cover Design : Hemashankar Aduri

For Online Purchases & e-Book
www.kinige.com

Price : ₹ 75/-

## INTRODUCTION

# తీపిగురుతు

.... కాల్పనిక సాహిత్యంలో వర్తమాన సామాజిక సమస్యలను, అందుకు కారణం అయిన మానవ ప్రవర్తన, తీరులను అభివ్యక్తం చేయటానికి అవకాశం అవసరం ఉన్నాయి. ఈ పనిని సమంజసంగా సమర్ధవంతంగా చేసిన నవల ఇది. గ్రామీణ జీవనం, రైతుల ఇక్కట్లు, చక్కెర మిల్లులకు / వ్యాపారస్తులకు దళారీలకు ఉన్న సంబంధాలు, సంసారాలలో వీటి ప్రభావం యథాతథంగా చూపించారు. శ్రమ శక్తి, భూ వసతి, ప్రభుత్వం చేస్తున్న కొద్దిపాటి సదుపాయాలు, ప్రకృతి విలయం ప్రజల స్థితిగతులను తారుమారు చేస్తున్న వ్యవహారం - ఇవన్నీ ఇందులో ప్రస్తావన అవుతాయి.

ఎటువంటి పటాటోపం, ఆర్భాటం లేకుండా సూటిగా సరళంగా రచించారు శ్రీ సీతారామమూర్తి. మూడోతరంలోనైనా జీవితాలలో ఉషస్సు ప్రస్ఫుటం అవుతుందనే ఆశాభావంతో నవల ముగిస్తారు. హాయిగా చదువుకుని జీవిత వికాసం పట్ల ఆలోచనలు పెంచుకునేందుకు వీలు కలుగజేసే ఈ నవల కొత్త వెలుగు.

# తీపిగురుతు

**ఆకాశం మీద రెండు గద్దలు రెక్కలల్లార్చి గిరికీలు కొడుతున్నాయి, అటు ఆకాశానికి అందనంత దూరంలో - ఇటు భూమికి ఆమడ దూరంలో.**

పుష్యమాసపు చివరిరోజులు -

తూరుపు ఎఱ్ఱబడి ఆట్టేసేపు కాలేదు.

చీకటిలోకానికీ వెలుగు ప్రపంచానికీ మధ్య జాలువారుతున్న మంచుతెరలు తప్పుకుంటున్నా యప్పుడే.

సంగమయ్య దుప్పటి తొలగించి కళ్ళువిప్పేడు.

ఎండ నులి వెచ్చగా తగిలింది ముఖానికి. ఎడ్లు తమవిధిని నిర్వర్తిస్తూనే వున్నాయి. బండి చక్రాల కమ్మీల కిందపడి కంకర నలిగిపోతూనే వుంది.

బ్రతుకు గతుకుల్లోంచి బండి సాగుతూనే వుంది.

రథంలో మారాజులా కొరడా పట్టుకుని లేచి కూర్చున్నాడు సంగమయ్య. ఎడ్లపై కొరడా ఝుళిపించాలనుకున్నాడు కానీ చేతులు రాలేదు.

నోరులేని గొడ్లు. తన బతుకు బాటకి దిక్సూచిల్లాంటి గొడ్లు.

నరాలు నమిలేసే చలిలో... నాలుగో ఝాముున బండి పూస్తే దినచర్యని ప్రారంభించాయి, నాలుగు గడ్డి పరకల్నీ యిన్ని కుడితి నీళ్ళనీ ఆశించి -

ఛ ఛ. నోళ్ళు లేకపోతే వూడిగంచేసే బతుకులైపోతాయి గాబోలు! జంతువుల్లో నోరున్న జంతువైతే మనిషికీ హడలే!

తొలి ఉషస్సులో తన తలలో ప్రవేశించే ఆలోచనలకు తనకు తానే ఆశ్చర్యపోయేడు సంగమయ్య.

బండి దాదాపు నిలబడిపోయినట్లే కదుల్తోంది. క్రిందికి చూశాడు. చౌడుపేటనీ మెటల్ రోడ్డునీ కలిపే కంకర రోడ్డు అంతటితో ఆఖరైంది. బండిని మెటల్‌రోడ్డు ఎక్కించే ప్రయత్నంలో ఎడ్లు శాయశక్తులా లాగుతున్నాయి. మెటల్‌రోడ్డు మెరక నుండటం వల్లా, బండినిండా సరుకు వుండటం వల్లా

అడుగు ముందుకు వేయబోయి రెండడుగులు వెనక్కు వేస్తున్నాయి.

బండి దిగి, చక్రాన్ని బలంగా ముందుకు తోసి, ఎడ్లకు సాయం చేసి రోడ్డెక్కేడు సంగమయ్య.

అంతస్తు ఎదిగినట్లు ఆనందపడి, వూపిర్లు తీసుకున్నాయి ఎడ్లు.

ట్రంకురోడ్డు మీద మెటల్ కమ్ములున్న బండి చక్రాలు సాఫీగా సాగిపోతున్నాయి.

బండెక్కి నడుంజారబెట్టేడు సంగమయ్య - ఎండ మాయమైంది - విశాలంగా పరుచుకున్న చెట్ల నీడలు చిరు చలిని సృష్టిస్తున్నాయి.

దువ్పట్నే గుండెల్దాకాలాక్కుని లంకాకు చుట్ట అంటించి రెండుదమ్ములు లాగి ముందుకు చూశాడు.

కనుచూపు మేరలో గమ్యం కన్పించలేదు. కానీ కళ్ళు మూసుకుపడుకున్నా తనమీద ఆధారపడ్డ జీవులు తనని గమ్యం చేరుస్తాయి సుఖంగా అనే ధైర్యముంది.

సుఖమనేమాట మదిలో మెదిలేటప్పటికి సంగమయ్య ఆలోచనలు ఎక్కడెక్కడికో పోయాయి. సరిగ్గా... క్రితం యేడు సంకురేత్తిరి సంబరాల్లో చూసేడుతను ఈశ్వరమ్మని. చూసినపుడేమనుకున్నాడో అదే అన్నాడు అయ్యతో. అంతే! కొత్తమాస్యకి తనింటో కాలుపెట్టింది ఈశ్వరమ్మ తన యిల్లాలుగా.

వెనకనించి బస్సు హారను బొఁయ్‌మనడంతో పులిక్కిపడి లేచాడు సంగమయ్య.

“ఏట్నాయుడూ బండి తోల్తున్నావా రాజ్యాలేల్తన్నావా?... బండి కాస్త సైడుకి తియ్యి. మాక్కూడా దారియ్యి” పట్నంనించొస్తున్న ఫస్టుబస్సులోని క్లీనర్ కుర్రాడు అదిలించాడు.

కొరడాకర్ర వీపుమీద తగిల్నట్టయింది సంగమయ్యకి.

కర్ర వీపుమీద తగిలేసరికే పక్కకుతప్పుకున్నాయి ఎడ్లు. బస్సు దూసుకుపోయింది. మళ్ళీ రోడ్డంతా నిశ్శబ్దం, నిర్మానుష్యం -

అశోకుడి కాలంనాడు నాటించిన రోడ్ల కిరుపక్కలా చెట్లు ముదురుతున్న ఎండ. ఏటివంక చూశాడు సంగమయ్య - ఇసక దిబ్బలు బంగారంలా మెరుస్తున్నాయి - కన్నీళ్ళింకిన కళ్ళలో తళుక్కుమన్న ఆశలా పది గజాలు వెడల్పున్న ఆ ఏటి యిసుక తిన్నెలమధ్య గజం వెడల్పున పల్చగా పారుతోంది యేరు. బరువెక్కిన రెప్పల్లా అటూ యిటూ యిసుక తిన్నెలు చెలమలు తీసి కడవల్లోకి కర్రతెడ్లతో నీరు నింపుకుంటున్నారు పడతులు -

పేరు తెలియని పక్షులేవో ఆకాశంలో అరుస్తూ ఎగరుతున్నాయి.

"ఏరుమాలచ్చిమి - కొండదేవుడి నెత్తినపుట్టింది మా కడుపు నింపడానికే" అనుకున్నాడు సంగమయ్య.

వంతెన దాటింది బండి - దూరంగా... ఫేక్టరీవున్నంత మేరా ఆకాశంలో నల్లటి పొగ - సన్నగా ఏదో యినప చప్పుడు -

వెనక్కు చూశాడు సంగమయ్య - బండినిండా బంగారు తీగెలు కట్ట గట్టినట్లు చెరకుగడలు -

చేతికొచ్చిన పంట :

సంగమయ్యలో ఆనందం తాండవించింది.

* * *

ఫేక్టరీకి ఫర్లాంగు దూరంలోనే బండి ఆగిపోయింది - గేటు దగ్గిర బళ్ళునిలిపే స్థలమంతా నిండిపోగా రోడ్డుమీదే ఒక ప్రక్కగా ఎన్నో బళ్ళు చెరకు గడల భారంతో నిలబడి వున్నాయి - వాటి వెనుక ఆగింది సంగమయ్య ఎడ్ల బండి.

బండి దిగి ఎడ్లను విప్పి వాటిముందు కాస్త ఎండుగడ్డి పడేసి నాలుగడుగులు ముందుకేసి చూశాడు, తనూరు వాళ్ళు గాని తెల్సిన వాళ్ళుగాని కన్పిస్తారేమోనని. అతననుకున్నట్టే లకారం రైతు కన్పించాడు -

"ఏట్నాయుడూ, ఎప్పుడొచ్చినావు?" పలకరించేడు.

"ఏటడక్క-నిన్న రేతిరి పొద్దోయి పూసినాం బండి. అర్థరాతిరవుద్ది యీడకొచ్చి - గొప్ప సరుకొచ్చేసిందొకేపాలి - సలికి కొయ్యగట్టుకు పోనామంటేనమ్ము."

సంగమయ్య సంతోషించేడు - అతగాడు చలిలో సచ్చినందుక్కాదు - తను తెలివైనపనే చేశాడని.

"ఇంకేపాటి ఆలీస్యముంటాదటా?"

"అదేఁవోఁ ! ఈ రోజికి మాత్తరం తిళ్ళుండవ్ - అది కాయం. బళ్ళెన్నున్నాయో నారీలూ అన్నీ వొచ్చేసినాయి."

కాస్సేపు ఫేక్టరీ గేటు వైపు దృష్టి సారించాడు - నిజవేఁ - ఆ లెక్కన తానీ రోజంతా వుండక తప్పదు - అనుకుని వెనక్కు తిరిగొచ్చి బండిపక్కన రోడ్డు దిగి, చెట్టు నీడని గడ్డిలో కూర్చుని చిక్కంలో మడత పెట్టివుంచిన చీటీ తీసి చూసుకున్నాడు -

"సేర్ దనమెంత?" ముందు బండి రైతు గాబోలు అడుగుతున్నాడు.

"ఓయ్"

“ఫేక్టరీలో నీ సేర్ దన మెంతోయ్ ?”

“లేదు”

“ఏటి? సీటీ కొనుక్కోడమే?”

ఔనన్నట్లు తలూపేడు సంగమయ్య -

“ఎంతగ్గొన్నావ్?”

“పదీ” అన్నాడు సంగమయ్య -

‘ఏటో - ఎవుడి బాదలాడివి - నాలుగు సేర్లున్నాయ్ నాకు పేక్ట్రీలో - సేరుదనం వందగదా - నాలుగు సుట్లు నాలుగొందలు. పావుకారుకాడ అప్పుజేసి ఏసినాను - ఏట్నాబం?’ అంటూ వచ్చి సంగమయ్యకు కాస్తదూరంలో కూలబడ్డాడు.

‘అదేం?’

‘అదేమంటావేటి ఎర్రిబాగులోళ్ళాగ. యీటి మతలబులు నీకు తెలీవేటి?’

తెలీవన్నట్లు తలూపేడు సంగమయ్య.

‘దెలీవు మా అయ్యజూసుకునేవోడు - అయినా ఫేక్ట్రీకి సొమ్ముకట్టి చెరుకు తొలగలిగేంత మోతుబర్లంకాము. సన్న కారోళ్ళం.’

‘అద్గలాజెప్పు - సాగుబడి ఎంతేటి?’

‘ఏదీ - సొంతానికున్న ముక్క తిండిగింజలకి కూడ సరిపోదు - మరో ముక్క బాగానికుంది - ఓ అరెకరా పాయ్‌కారీ భూమ్మీద తోటేసినాను - అదీ రెండేళ్ళమట్టీ -’ వివరించేడు సంగమయ్య.

‘అయితే తిప్పలు అప్పటికాణ్ణించి ఆరంభమయ్యా యన్నమాట - బెల్లమాడతారా?’

ఔనన్నట్లు తలూపేడు సంగమయ్య.

‘అయితే యిను మరి. రైతోళ్ళంతా వందేసి సేరుదనం ఏసుకుని యీ ఫేక్ట్రీని పెట్టేంగదా -ఆనక గవర్మెంటోళ్ళిచ్చిన అప్పొందనుకో - అది వేరే సంగతి - అంటే యిది రైతోళ్ళ పేక్ట్రీ అన్నమాట - ఇందల షేరు దనమున్నవోడు సేరుకి ఏడున్నర టన్నుల చెరుకుదోలాల. అది నీకూ తెల్సు. మరి చెరుకుతోట నాటాలంటే పెట్టు బడుండాలా?’

“ఉండాలిగదా మరి.”

‘దానికోసం రుణాలిస్తారు. అనక చెరుకు తోల్నాక ఆ డబ్బు యిరగ్గోసుకుంటారు - అది తీరందె మళ్ళీ రుణమివ్వరు - పోయినేడు గాక మున్నేడు పంటపోయింది. చెరుకు తోల్నేదు - కష్టం జెప్పుకుంటే

వూరుకున్నారు. కానీ రుణమివ్వలేదు - షావుకారుకాడికిపోనాం. ఈ పాలీడబ్బు రాదు - పాత రుణానికే జమవుద్ది.'

ఈమారు కొంత అర్థమైంది సంగమయ్యకి. సేరుదనమున్న వాళ్ళకే సరుకెయ్యమని చీటీలిస్తారు - తమ లాంటివాళ్ళకి చీటీ లుండవు - ఎవరి దగ్గరో కొనుక్కోడమే -

ముందునున్న బళ్ళు కదలడంతో తన బండినీ ముందుకు తోలి రోడ్డు పక్కనించి బళ్ళు నిలిపే స్థలంలో పెట్టాడు సంగమయ్య - అప్పటికే ఎండ బాగా ముదిరింది - చల్దులు తినేసి నీడని విశ్రమించేరు రైతులు - బళ్ళన్నీ పది పన్నెండు వరసల్లో వున్నాయి - తను కూడ చల్దన్నం తిని చెట్టు నీడన మేనువాల్చేడు -

అతని మస్తిష్కంనిండా గజిబిజిగా ఆలోచనలు !

## 2

**పడమటి దిక్కున కూడ ఎరుపు మాయమై, మసక చీకటి తెరలు జారేయి - చిరు చలి కూడ గాలిలో జోరబడింది. నీళ్ళ పని పూర్తి చేసి, ముఖం కడుక్కుని పెళ్ళినాటి తెల్లచీర కట్టుకుని నుదుట రాగిపైసంత బొట్టు దిద్దుకుని ముంగిట్లో బంతిపూవు మొక్కల పక్కనున్న బండమీద కూర్చుని వీధిలోకి చూపు సారించింది ఈశ్వరమ్మ. ఆ చూపులో నిరీక్షణ వుంది.**

రామకోవిల అరుగుమీద చిరుగుల కంబళీ కప్పుకుని కూర్చుని, నాటురోడ్డుమీంచి వస్తున్న బళ్ళను చూస్తున్నాడు రంగన్న - అతని చూపులో నిరీక్షణ వుంది. ఆశ వుంది. అభిమానముంది. భవిష్యత్తుమీద కన్న కలల రూపముంది. ఆ బండిని ఆమడ దూరంనించే కనిపెట్టేయగలడు - ఆ బండికి కట్టిన ఎడ్లు పదేళ్ళ క్రితం కొన్నవి - అప్పట్లో అవి వెయ్యి రూపాయలు - ఒక రకంగాచూస్తే అవి తనకు ఆస్థే - ఆమాటకొస్తే తనేం ఆస్తిపాస్తులు పోగుచేశాడని? తాతల తండ్రుల ద్వారా సంక్రమించిన నాలుగెకరాల ముక్కనీ ముగ్గురన్నదమ్ములూ పంచుకుంటే తన వాటాకు మిగిలింది ఎకరం పొలం, నాలుగొందల రూపాయల అప్పూ - పెద్దన్నదమ్ముడు కాలం చేసి పదేళ్ళయింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2651**



* * *